శ్రీ [illegible] కల్యాణము

వేదాంతము

ప థ ద్వ మ ధ్యాః

—:౦:—

శుద్ధపత్రిక.

[illegible]

[illegible]



ఆశౌచనిర్ణయదర్పణమ్.

శ్లో॥ కర్మ స్వానర్హకారిత్వ మస్పృశ్యత్వంచ దేహినాం ।
యతః పాపా త్ప్రభవతి తదాశౌచ మితీర్యతే॥

ఆధునికః-యద్వా-విహితకర్మానర్హతాపాదకోఽదృష్టవిశేషః ఆశౌచ
మితి వ్యవస్థాపితవంతో గ్రంథకారాః॥

తా॥ మనుష్యులకు వేదచోదితకర్మము లాచరింప నర్హత లేకుండుటయు, మనుష్యులను ముట్టఁ గూడకుండుటయు, నేపాపములవలనఁ గలుగునో యదియే యాశౌచ మనఁబడును.

ఆశౌచప్రమాణమ్

శ్లో॥ జాతే విప్రో దశాహేన ద్వాదశాహేన భూమిపః ।
వైశ్యః పంచదశాహేన శూద్రో మాసేన శుద్ధ్యతి॥

కించ-షడశీతౌ-

శ్లో॥ బ్రాహ్మణక్షత్ర విట్ఛూద్ర వర్ణానాం పూర్ణసూతకమ్ ।
దశాహం ద్వాదశాహంచ పక్షమాసా వితిక్రమాత్॥

తా॥ బ్రాహ్మణులకుఁ బదిదినములు, క్షత్రియులకు పండ్రెండుదినములు, వైశ్యులకు పదునైదు దినములు, శూద్రులకు ముప్పది దినములును పూర్ణాశౌచము.

యాజ్ఞవల్క్యస్మృతిలో—

శ్లో॥ త్రింశద్దినాని శూద్రస్య తదర్థంన్యాయవర్తినః॥

అనఁగా పంచయజ్ఞాదికర్మలు చేయుచున్న శూద్రులకుఁ బదునైదుదినములు పూర్ణాశౌచమని తెలియవలయును.

రజస్వలాశౌచమ్

శ్లో॥ ప్రథమేఽహని చండాలీ ద్వితీయే పతితా స్మృతా ।
తృతీయే రజకీ ప్రోక్తా చతుర్థే శూద్రికా భవేత్ ।
పంచమేఽహని శుద్ధా స్యాత్ దైవ్యే పిత్ర్యే చ కర్మసు ।
చతుర్థేఽహని భర్తుస్స్యా చ్ఛుద్ధా సంభోగకర్మణి॥

తా॥ రజస్వలయైన స్త్రీ మొదటి దినమునందు చండాలి, రెండవదినమునందు పతితురాలని మూఁడవదినమునందు చాకలిదానితో సమానురాలని నాలుగవదినమునందు శూద్రస్త్రీతో సమానురాలని చెప్పఁబడినది. ఐదవదినమునందు దేవపిత్రుకార్యముల విషయమై పరిశుద్ధురాలగును. నాలుగవదినమందైనను సంభోగకర్మకు శుచిర్భూతురాలని తాత్పర్యము.

శ్లో॥ రజస్వలా యదిస్నాతా పునరేవ రజస్వలా । అష్టాదశదినాద
ర్వాగశుచిత్వం న విద్యతే॥

తా॥ రజస్వలయైన స్త్రీ స్నానముచేసి శుచియై తిరిగి పదునెనిమిది దినముల లోఁగా రజస్వలయగుచో నది స్నానముచేఁ బవిత్రురాలగును; కాని యపవిత్రురాలు గాదని తాత్పర్యము.

కించ:— నిర్ణయసింధుభావశ్లోకేస్మృతః॥

శ్లో॥ రజోదర్శన మారభ్య త్ర్యహ మాశౌచ మీరితమ్ ।
ఆసప్తదశ పర్యంతం స్నానమష్టాదశే త్ర్యహః॥
ఊనవింశే ద్వ్యహం స్త్రీణా మూర్ధ్వం ప్రాక్త్ర్యహం స్మృతం ।
రజస్వలా చతుర్థేఽహ్ని స్నానాచ్ఛుద్ధి మవాప్నుయాత్॥

తా॥ స్త్రీ రజోదర్శనమైన దినము మొదలుకొని ఆశౌచము 3 దినములు, రజోదర్శనమైనదినము మొదలుకొని ౧౭ దినములలోపునఁ దిరిగి రజోదర్శన మయ్యె

జేసి స్నానము; పదునెనిమిదవ దివసమున రజోదర్శన మయ్యెనేని ౧ దినము; ౧౯-ది నంబున రజోదర్శన మయ్యెనేని ౨ దినములు; అటుపైని దినిని రజోదర్శన మయ్యెనేని మూఁడుదినములు. ఇది ఆన్ధ్రాచారము.

అయినప్పటికి రజోదర్శన మైనదినము మొదలు ఆశౌచము మూఁడుదినములు; రజోదర్శన మైనది మొదలుకొని పండ్రెండుదినములలోఁ దిరిగి రజోదర్శన మయ్యెనేని స్నానముచే శుద్ధియగును; పదునాలుగు దినములకు పైన ఆశౌచము మూఁడు దినములు. ఇది ద్రావిడాచారము.

ఆశౌచదిననిర్ణయః

కాశ్యపః-శ్లో॥ రాత్రిం భాగత్రయం కృత్వా ద్వౌభాగౌ పూర్వవాసరే।
ఉత్తరార్ధం పరదిన మృతౌతు మృతసూతకే॥

తా॥ రాత్రియందు రజోదర్శనము, జాతము, మృతము సంభవించినప్పుడల ఆ రాత్రికాలము మూఁడువంతులు చేసి మొదటి రెండు వంతుల కాలములోను రజో దర్శనాదులు సంభవించినయెడల పూర్వదినము, మూఁడవవంతులో సంభవించినచో పరదినము గ్రాహ్యము.

జాతాశౌచప్రకరణమ్.

ధర్మప్రవృత్తౌ-శ్లో॥ జాతకం మృతకం చేతి ద్వివిధం సూతకం స్మృతమ్।
స్రావః పాతః ప్రసూతిశ్చేతి త్రివిధం జాతకం స్మృతమ్॥

తా॥ జాతమనియు, మృతమనియు, ఆశౌచము రెండువిధములు; అందు జాతాశౌచము స్రావమనియు, పాతమనియు, ప్రసవమనియు, మూఁడువిధములు.

అత్ర జాతా స్రావపాతప్రసవనిర్ణయః

పరాశరః-శ్లో॥ ఆ చతుర్థా ద్భవే త్స్రావః పాతః పంచమషష్ఠయోః।
అత ఊర్ధ్వం ప్రసూతి స్స్యా ద్దశాహం సూతకం భవేత్॥

తా॥ గర్భధారణమైనది మొదలుకొని నాలుగు మాసములలోఁ గా గర్భము జారిపోయెనేని అది స్రావమనియు, ఐదారవ మాసములయందు గర్భస్థపిండము పతితమయినచో (పడిపోయినచో) అది పాతమనియు, ఏడవమాసము మొదలుకొని ప్రసూతి

కలుగు ప్రసవమునందుఁ బ్రసవమయినచోఁ దల్లికిఁ బదిదినము లాశౌచమనియు తెలియఁ గలదు.

స్రావాశౌచనిర్ణయః

పారాశరః-శ్లో॥ త్రిషు మాసేషు గర్భస్య స్రావే మాతు స్త్రిరాత్రికం ।
చతుర్థేతు చతూరాత్రం మునిభి స్సముదీరితమ్ ॥

తా॥ మూఁడవనెల గర్భస్రావమందు బ్రాహ్మణస్త్రీకి మూఁడుదినము లును, నాలుగవనెల గర్భస్రావమందు నాలుగువర్ణస్త్రీలకును నాలుగుదినము లాశౌచము.

అత్ర విశేషః

మరీచిః-శ్లో॥ గర్భస్రావే యథా మాస మచిరేతూత్తమే త్ర్యహాత్ ।
రాజన్యేతు చతూరాత్రం వైశ్యే పంచాహ మేవచ ।
అష్టాహేనతు శూద్రస్య శుద్ధి రేషా ప్రకీర్తితా ॥

తా॥ మూఁడవనెల గర్భస్రావమందు బ్రాహ్మణాది చతుర్వర్ణ స్త్రీలకును క్రమముగా ౩-౪ ౫-౮ దినములును, నాలుగవనెల గర్భస్రావమందు చతుర్వర్ణ స్త్రీలకు ౪ దినము లాశౌచము.

పిత్రాదివిషయేనియమః

శ్లో॥ స్రావే నైవ పితు స్స్నానం సపిండానాం నవిద్యత ఇతి ॥

తా॥ మూఁడవనెలగర్భస్రావమందుఁ దండ్రికిని సోదరభ్రాతలకును స్నానముచే శుద్ధియనియు, జ్ఞాతులకు స్నానము నిమిత్తము లేదని యభిప్రాయము.

వృద్ధవిష్ణుః-శ్లో॥ త్రిరాత్రం స్రావ మాశౌచం మాతు రేవ విధీయతే ।
పిత్రాదీనాం సపిండానాం సద్య శ్శుద్ధి ర్జలాప్లుతావితి ॥

తా॥ నాల్గవమాసమందలి స్రావమందు తండ్రికిని సోదరభ్రాతలకును జ్ఞాతులకును స్నానముచే శుద్ధి యగును.

చతుర్థమాసే ఉపత్యక్షీణస్రావే జనుః స్యావిశేష మాహ.

వృద్ధవశిష్ఠః—

సూ॥ గర్భస్రావే మాసతుల్యా రాత్రయ స్త్రీణాం స్నానమాత్ర
మేవ పురుష స్యాపత్యక్షీణస్రావే త్రిరాత్ర మితి.

తా॥ నాల్గవమాసమందు యించుక క్షీణ స్రావమందు తండ్రికి మూఁడు దినము లాశౌచము.

అథ పాతాశౌచనిర్ణయః

మరీచిః—శ్లో॥ పాతే మాతు ర్యథామాసం పిత్రాదీనాం దినత్రయం।
ప్రాచీనపదశీత్యా మపి.

శ్లో॥ పంచమే పంచమస్త్రే తు షడ్దినం పాతసూతకం।
మాతుస్తత్ర మశౌచం స్యాత్పితుశ్చ త్రిదినం సమమితి॥

తా॥ ఐదవమాసపాత మందైదు దినములును, ఆరవమాస పాతమందు ఆరు దినములును, తల్లి కాశౌచము; తండ్రికిని జ్ఞాతులకును మూఁడు దినములు పాతాశౌచ మనియు మరీచిచేఁ జెప్పఁబడెను. మరియుఁ ప్రాచీనపదశీతియం దిటులే చెప్పఁ బడియున్నది. ఈపాతాశౌచము నాలుగువర్ణములకు సమానమేగాని భేదములేదని విశేషము చెప్పఁబడినది.

గ్రామాంతరగర్భపాతే విశేషః

శ్లో॥ అదంతజాతే తనయే శిశౌ గర్భచ్యుతే తథా।
సపిండానాంతు సర్వేషా మహోరాత్ర మశౌచకమితి॥

వ్యా:- అదంతజాతేమృతే జ్ఞాతీనా మహోరాత్రవిధానం దహనే
వేదితవ్యం.

తా॥ పైనిఁ జెప్పఁబడినగర్భపాతము గ్రామాంతరమందు జరిగెను ద్వితీయాదుల
మ జ్ఞాతులకును నొకదినమాశౌచమనిభావము.

చతుర్వింశతిమతే

శ్లో॥ అథసప్త స్వవమా న్మాసా చ్ఛుద్ధిస్స్యా త్ప్రసవేకథం।
మృతే౽పవతివా తస్మి న్సూతకాది ర్మాసపసంఖ్యయేతి॥

తా॥ ఏడవనెలమొదలుమాసములదాఁక ప్రసవమైనచో దానికి [illegible] మాససంఖ్యచేఁ గ్రమముగ [illegible] దినము లాశౌచము, మాతృకి త్రిదినము లాశౌచము చతుర్వింశతిమతమందుఁ జెప్పఁబడినది. ఏడవనెల మొదలు [illegible] యాశౌచ మాచరింపవలెను.

అతీతసపిండాదినిర్ణయః

వ్యాఘ్రపాదః :—

శ్లో॥ సపిండతాతుపురుషే సప్తమే వినివర్తతే। సమానోదకభావ
స్త్వనువర్తేతా చతుర్దశాత్। జన్మనామ్నో స్స్మృతే రేకే
తత్పరం గోత్రముచ్యత ఇతి॥

వ్యా. ఏకస్మిన్ గోత్రే కూటస్థప్రభృతిగణితాః పుత్రపౌత్రాదయ
స్సప్తపురుషాః। పరస్పరం సపిండాః। అష్టమప్రభృతి చతుర్దశ
పర్యంతా స్సమానోదకాః। తతః పర మేకవింశతిపర్యంతా స్స
గోత్రాః। పంచదశాత్ప్రభృతి జన్మనామ్నో ర్మధయో రన్య
స్యతరస్య విస్మృతౌ సగోత్రా ఏవ। అస్మత్కులప్రభవో౽య
మితి స్మరణాభావో జన్మవిస్మృతిః। దేవదత్తనామా౽య
మితి స్మరణాభావో నామవిస్మృతిః॥

తా॥ కూటస్థుఁడు మొదలుకొని యేడవపురుషునిపర్యంతము సపిండులనియు, ఎనిమిదవపురుషుఁడు మొదలుకొని పదునాల్గవపురుషునిపర్యంతము సమానోదకులనియు, పదిహేనవపురుషుఁడు మొదలుకొని యిరువదియొకపురుషునిపర్యంతము సగోత్రులనియు, తెలియవలెను. సమానోదకుఁడని తెలియనప్పుడు సగోత్రుఁడనిగాఁ దెలియవలెను.

నాభిచ్ఛేదనమ్.

అత్రాహ–జైమినిః:—

శ్లో॥ యావన్నఛిద్యతేనాళం తావన్నాప్నోతిసూతకమ్ ।
ఛిన్నేనాళే తతః పశ్చాత్సూతకంతు విధీయత ఇతి॥

వ్యా:–నాభిచ్ఛేదా త్పూర్వం జాతకర్మకరణాయ తత్సాహ య్యకరణాయచ మాతాపిత్రోర్భ్రాతౄణాం స్నానేనాంగ తత్స మాప్తిపర్యంతం సూతకం నాస్తీత్యర్థః.

తా॥ పుత్రోత్పత్తియైనప్పుడు జాతకర్మనిమిత్తముగను నాభిచ్ఛేదమునకుఁ బూర్వము పిత్రాదులకు స్నానముచేసి జాతకర్మసమాప్తిపర్యంతము జాతాశౌచము లేదని యభిప్రాయము.

సమానోదకసగోత్రాశౌచనిర్ణయః

జాబాలిః–

సప్తమే సోదకానాంతు త్రిరాత్రా చ్ఛుద్ధిరిష్యత ఇతి.

తా॥ జాతాశౌచమందు సమానోదకులు మూఁడుదినములు గతించినప్పుడు పరిశుద్ధులగుదురని యభిప్రాయము.

ప్రాచీనగ్రంథే—

సగోత్రవిషయే జననాశౌచవ్యవస్థా ప్యస్మరణాత్తేషాం కిమపి నాస్తీతిద్రష్టవ్యం.

తా॥ సగోత్రులవిషయమై జాతాశౌచ మేగ్రంథమందును చెప్పఁబడనందున వారలకు స్నానమైనను నిమిత్తములేదని తెలియవలెను. మఱియును సమానోదకసగోత్రాశౌచములు పైఁజెప్పినప్రకారము వారలకు స్వవర్గములకు సమానమే కాని భేదము లేదని తెలియవలెను.

సూతికాయాః

పచనాదికర్మ స్వధికారనిర్ణయః

పైఠీనసిః- సూ॥ సూతికాం పుత్త్రవతీం వింశతిరాత్రేణ సర్వకర్మాణి కారయేన్మాసేన స్త్రీజననీ మితి॥

తా॥ సూతికా స్త్రీ పుత్త్రునికిఁ గనెనేని యిరువదిదినములు గడచినపిమ్మటను, పుత్త్రికను గనెనేని మాసముగడచినపిమ్మటను పచనాదికర్మముల కర్హురాలని తాత్పర్యము.

పితృగృహేపుత్రీప్రసవేపిత్రాదీనామాశౌచనిర్ణయః

విష్ణురపి:-

సూ॥ సంస్కృతాసు స్త్రీషు నాశౌచం పితృపక్షే । తత్ప్రసవమరణే పితృగృహే స్యాతాం తదైకరాత్రం త్రిరాత్రంచేతి॥

తా॥ తండ్రియింటియందుఁ బుత్త్రిక ప్రసవమైనను మృతినొందినను మాతాపితృభ్రాతలకు మూఁడుదినములును పితృపక్షీయుల కొకదినము నాశౌచమని భావము.

నాభిచ్ఛేదాత్పూర్వం శిశుమరణాశౌచనిర్ణయః

వృద్ధమనుః—జీవ న్జాతో యది తతో మృత సూతక ఏవతు ।
సూతకం సకలంమాతుః పిత్రాదీనాం దినత్రయమితి॥

స్మృత్యంతరేపి

శ్లో॥ నాభికృంతనతః పూర్వం శిశోర్నిష్క్రమణం యది ।
జాతాశౌచంతు సర్వేషాం త్రిరాత్రమితి నిశ్చయః॥
సద్యశ్శుద్ధిస్తుమృతకే పిత్రాదీనాం వినిర్ణయఇతి॥

తా॥ శిశువు ప్రాణముతోఁ బుట్టి నాభిచ్ఛేదమునకుఁ బూర్వము మరణము నొందెనేని తల్లికిఁ బదిదినములును, తండ్రికిని సోదరులకును జ్ఞాతులకును మూడు దినములున్ను జాతాశౌచమునియు, మృతాశౌచముస్నానమాత్రముచే నివర్తించును.

అథదాత్రివిడాచారము, బొడ్డుకోయకముందు శిశువు చనిపోయినయెడల తల్లితోఁబాటు తండ్రి మొదలగుజ్ఞాతులు పదిదినములు పురుడు పట్టుదురు.

నాభిచ్ఛేదాత్పరంశిశుమరణేచాశౌచ నిర్ణయః

ధర్మప్రవృత్తౌ.-

శ్లో॥ మృతస్య ప్రసవే చైవ నాభిచ్ఛేదాత్పురం మృతే।
మాతుః పితుశ్చ సర్వేషాం సశావాం జ్ఞాతినాం స్మృతమ్॥

స్మృత్యంతరేపి.-

శ్లో॥ ఛిన్ననాభేశ్శిశో ర్మృత్యౌ మృతస్య ప్రసవేఽపిచ।
పితుశ్చ గోత్రిణాంచైవ సర్వేషాం పూర్ణసూతకమ్॥

తా॥ తల్లిగర్భమునందే మరణమునొంది శిశువు పుట్టినను నాభిచ్ఛేదమైన పిమ్మట శిశువు మరణముఁబొందెనేని దల్లిదండ్రులకును సోదరులకును జ్ఞాతులకును పదిదినములు జాతాశౌచ మనిభావము.

బృహస్పతిః.-

శ్లో॥ దశాహాభ్యంతరే బాలే ప్రమీతే తస్య బాంధవైః।
శావాశౌచం నకర్తవ్యం సూత్యాశౌచం విధీయతే॥

తా॥ దశాహమునకులోఁగా శిశువు మరణము బొందెనేని వానిజ్ఞాతులకు జాతాశౌచమేకాని మృతాశౌచము లేదని తాత్పర్యము.

కించ.- నాభిచ్ఛేదా దూర్ధ్వం శిశుమరణె మాతాపితృభ్రాతౄణాం మృతాశౌచ మేవేత్యాహ వ్యాఘ్రః॥

శ్లో॥ జాతే మృతే సపిండానాం సద్యశ్శౌచం విధీయతే దశాహేనై
వదంపత్యో స్సోదరాణాం తథైవహి॥

తా॥ నాభిచ్ఛేదమైనపిమ్మట దశాహమధ్య మందు శిశుమరణము బొందెనేని జ్ఞాతులకు మృతాశౌచము స్నానముచే నివర్తించుననియు జాతాశౌచము

దశాహశేషముచే నివర్తింపఁబడునియుఁ, దల్లిదండ్రులకును సోదరులకును ఆశౌచము నివర్తియగునంతవఱకు స్పర్శాశౌచమే గాని జాతాశౌచముగాదనియు, జన్మదినమందే యా శిశువుమరణము నొందెనేని, బంధువులకు స్పర్శాశౌచముగాదనియు, జన్మదినానంతరము దశాహములోపల మరణమునొందెనేని దశాహశేషముచేతనే శుద్ధి యనియు భావము.

శ్లో॥ అంతర్దశాహే జాతస్య శిశో ర్నిష్క్రమణం యది । సూతకే నైవ శుద్ధిస్స్యాత్పిత్రో శ్శాతాతపోఽబ్రవీ దితి॥

తా॥ నాళచ్ఛేదనమైనపిమ్మట దశాహములోఁగా శిశువు మరణమునొందెనేని దల్లిదండ్రులకును సోదరభ్రాతలకును జాతాశౌచశేషముచేతనే స్పర్శాశౌచము నివర్తించునని భావము.

ద్రావిడానాంతు.

వా॥ ద్రావిడానాంతు కన్యాజననే మాతాపితృభ్రాతౄణాం పితృవ్యతత్పుత్రయోః పితామహతద్భ్రాత్రో స్స్యాశౌచం అన్యేషాం కిమపి నాస్తి। పితృవ్యో భిన్నోదరశ్చే త్తస్యైవాఽశౌచం। తత్పుత్రస్యాశౌచంనాస్తి। మాతృశాయాం స్త్రీప్రసవే చత్వారింశ ద్దినా న్యాశౌచం। పుంప్రసవే మాస మాశౌచమ్॥

తా॥ ద్రావిడులకు స్త్రీసంతానము గలిగినప్పుడు తల్లి తండ్రి అన్నదమ్ములు, పినతండ్రి వారిపుత్రులు, తాతలు పినతాతలు వీరలకుఁ దప్ప యితరులకు జాతాశౌచములేదు; భిన్నోదరుఁ డగుపినతండ్రియొక్క కొడుకులకును ఆశౌచములేదు. స్త్రీప్రసవమునందు నలువదిదినములును పురుషప్రసవమునందు ముప్పదిదినములును దల్లికి జాతాశౌచము.

వా॥ పితృగృహే పుత్రీప్రసూతా చే త్తన్మాతాపిత్రో స్త్రిరాత్రం తద్భ్రాతౄ రేకరాత్రం। జ్ఞాతీనాం కిమపి నాస్తి॥

తా॥ తల్లిదండ్రులయింటఁ బ్రసవించినయెడఁ దల్లిదండ్రులకు మూఁడుదినములును, అన్నదమ్ములకొకదినంబును ఆశౌచముగలదు. జ్ఞాతులకేమియులేదు.

వా॥ దశాహమధ్యే శిశుమరణే మాతాపిత్రో ర్దశాహాశేష పర్యంతం మృతకాశౌచం। భ్రాతౄణాం జాతాశౌచమేవ। దశమ దినే శిశుమరణే మాతాపిత్రో ర్దశాహా దూర్ధ్వం ద్విరాత్రం। తస్మిన్నేవదినే అష్టమయామే శిశుమరణే త్రిరాత్రం। అన్యత్సర్వం సమానం॥

తా॥ పదిదినములలోపల శిశువు మరణించినయెడల పుట్టినదినము మొదలుకొని పదిదినములవఱకు తల్లిదండ్రులకు మృతాశౌచము, అన్నదమ్ములకు పురుడుమాత్రముండును. పదియవనాడు శిశువు మరణించినయెడల పిదప రెండుదినము లాశౌచము పట్టవలయును, పదియవదినమునం దెనిమిదవజామున శిశువు మరణించినయెడల మూఁడు దినము లాశౌచము; మిగిలిన దంతయును సమానము.

అతిక్రాన్తాశౌచమ్

శ్లో॥ సపిణ్డానా మతిక్రాన్తం మాతాశౌచం న విద్యతే।
పితా శ్రుత్వా పుత్త్రజన్మ స్నానా చ్ఛుద్ధో భవత్యలమ్॥

తా॥ సపిండులకుఁ గడచిపోయినయాశౌచ మంటునంత చిక్కులేదు. తండ్రి పుత్త్రజన్మమును విని స్నానముచేసినతోడనే పరిశుద్ధుఁ డగును.

దశాహాదుపరి పుత్త్రమరణే

శ్లో॥ దశాహానంతరం పుత్త్రే మృతే పిత్రో ర్దినత్రయమ్।
భిన్నోదరాణాం భ్రాతౄణాం సోదరాణాం తథైవచ।
అవివాహితకన్యానా మేవమేవ భవేదఘమ్॥

తా॥ పదిదినములకుఁ దర్వాతఁ బుత్త్రుఁడు మృతినొందినయెడలఁ దల్లిదండ్రులకును సోదరులకును భిన్నోదరులకును (సవతితల్లికొడుకులు) పెండ్లికానియక్కచెల్లెండ్రకును మూఁడునాళ్లు మృతాశౌచ ముండును.

శ్లో॥ ఇతరేషాం సపిణ్డానాం నిర్ణయం యచ్చ తచ్ఛృణు।
సపిణ్డానా మసంవర్తం ద్వివర్షా ద్దిన మీరితమ్॥

తా॥ ఇతరులైనసపిండులకు పుట్టినపర్యంతము సద్యస్స్నానముతో నిర శుద్ధియగును. పిమ్మట రెండేండ్లవరకు ఒక్కదిన మాశౌచ మని తాత్పర్యము.

అనుపనీత మృతాశౌచమ్.

శ్లో॥ అర్వా గుపనయా త్పిత్రో స్త్ర్యాత్యాగాంచ దినత్రయం ।
అర్వాగ్దంతోద్గమా చ్చౌలా త్తథోపనయనా త్క్రమాత్ ॥
సద్యోదినం త్రిరాత్రంచ సపిండానాం ప్రకీర్తితం ।
దహనేతు త్రిరాత్రం స్యా దాశౌచ మపి గోత్రిణాం ॥
అజాతదంతదహనే త్యాగే చైకాహ ముచ్యతే ।
అతిక్రాంతం తూపనయా దర్వాక్స్నా స్యేవ కస్యచిత్ ॥

తా॥ ఉపనయనము కాకమునుపు బాలుఁడు మరణించినయెడ మాతాపితృలకును జ్ఞాతులకును మూఁడుదినము లాశౌచము; దంతములు రాకమునుపు శిశువు మృతిఁబొందినయెడ జ్ఞాతులకు స్నానముతో సరి. పుట్టువెండ్రుకలు తీయక ఉండినయెడ ఏకదినము. ఉపనయనము కాకముందైనయెడల మూఁడుదినములును జ్ఞాతుల కాశౌచము. అది అనుపనీతమృతశిశువును దహనము చేసినపక్షమున మూఁడుదినములును, పండ్లు రాకమునుపు దహనముగాని త్యాగముగాని చేసినప్పుడు ఒక్కదినమును జ్ఞాతుల కాశౌచము. అనుపనీతమరణమునందు కాలాంతరాశౌచము త్రిరాత్రాదిజ్ఞాతుల కుండదని తెలిసిన. అనుపనీతునికి దహనాది సంస్కారములను దేశాచారము ననుసరించి జరుపవలయును.

కన్యామరణాశౌచమ్.

శ్లో॥ అనూఢాయా మృతౌ పిత్రో స్త్ర్యాహత్యాగాంచ దినత్రియం
దిన మూఢాంతదనా దితిధర్మవిదో విదుః ।
జ్ఞాతీనాం స్నానమాచౌలా దావాగ్దానా ద్దినంభవేత్ ।
వాగ్దానేతు త్రిరాత్రంస్యా త్పితృభర్తృకులద్వయోః ।
అనూఢాచే ద్విజః పశ్యే ద్దశాహం తన్మృతౌ భవేత్ ।

తా॥ పెండ్లి గానిశిశువు మరణించినప్పుడు మాతాపితృభ్రాతలకు మూడుదినములు ఆశౌచము. దంతములు రాకముం దైనయెడ ఏకాదినంబని కొందఱు వచించిరి. దంతములువచ్చిన తరువాత చౌలకర్మ కాకముందు మరణించినయెడ జ్ఞాతులకు స్నానముతో సరి. చౌలకర్మ జరిగిన మొదలుకొని గాని మూడవసంవత్సరము మొదలుకొని గాని వాగ్దానములోపల మరణించిన జ్ఞాతుల కేకాదినంబును, వాగ్దానము మొదలుకొని వివాహములోపల మరణించెనేని, తండ్రివైపువారికిని పెనిమిటి వైపువారికిని మూడుదినములును ఆశౌచము. పెండ్లికాకముందు రజస్వలయై మరణించినయెడల నందఱకును బహిష్టము ఆశౌచము.

ఉపనీతమృతాశౌచమ్.

శ్లో॥ ఉపనీతమృతౌ పూర్ణం సర్వేషాం మృతకంభవేత్ ।
సకోదకానాం త్రిదినం సగోత్రాణాంతు మజ్జనమ్ ।
ఉపనీతశబ్దో వివాహితస్త్రీణా మప్యుపలక్షకః ।
స్త్రీణా ముపనయనస్థానే వివాహః పరికీర్తితః ॥

తా॥ ఉపనీతుడు మరణించినయెడల సపిండులకు సంపూర్ణాశౌచము; సమానోదకులకు మూడుదినములు ఆశౌచము – సగోత్రులకు స్నానముతో సరి–అనుపనీతుడు మరణించినప్పుడును, వివాహము కానిస్త్రీ మరణించినప్పుడును, వివాహముకానివాడు మరణించినప్పుడును, సమానోదకులకు స్నానముతో సరి. స్త్రీలకుపనయనములేదు – దానికి ప్రత్యామ్నాయము వివాహము నియమింపఁబడెను.

పుత్రీమరణాశౌచమ్.

వా॥ వివాహా దూర్ధ్వం పితృగృహే పుత్రీమరణే మాతాపితృభ్రా
తౄణా మసోదరభగినీనాంచ త్రిరాత్రం । జ్ఞాతీనామేకరాత్రిం
భ్రాతృపత్నీనాం స్నానమాత్రం । ద్వివిధానాంతు మాతా
పితరౌ త్రిరాత్రం భ్రాతృభగినీనామేకరాత్రిం జ్ఞాతీనాం
కిమపి నాస్తి ॥

తా॥ వివాహితస్త్రీ తల్లిదండ్రులయింట మరణించినపుడు తల్లి, తండ్రి, అన్నదమ్ములు, పెండ్లికాని చెల్లెండ్రు, వీరలకు మూఁడుదినములును, దాయాదులకొక దినమును, సూతకము అన్నదమ్ముల భార్యలకు స్నానముతో పరిశుద్ధి. వేఱింటిలోఁ దలిదండ్రులకు మూఁడుదినములు. అన్నదమ్ములకు, చెల్లెండ్రకు ఒకదినము. దాయాదుల కేమియు లేదు.

వా॥ యది మాతాపితృభ్రాతరో విభక్తా। భిన్నగృహవాసినశ్చేత్ పితృగృహే మరణే। పిత్రో రేవ త్రిరాత్రం। భ్రాతృగృహేచే ద్భ్రాతురేవ త్రిరాత్రం। జ్ఞాతిగృహేచే త్తేషా మేకరాత్రం। అన్యత్ర మరణే మాతాపితృభ్రాతౄణాం పక్షిణీ। జ్ఞాతీనాం కిమపి నాస్తి.

తా॥ పితాపుత్రులు విభక్తులై వేర్వేఱుగృహములం దుండినపుడు ఎవరింట మరణించునో వారికి మూఁడుదినములు సూతకము. తక్కినవారికి ఒకదినము. జ్ఞాతులయింట మరణించినపుడు పితాపుత్రులకొక్కదినము జ్ఞాతులకు మూఁడుదినములును. అన్యగ్రామమున జరిగినయెడల మాతాపితృభ్రాతలకు ౧½ దినము. జ్ఞాతుల కేమియు లేదు.

మాతాపితృమృతాశౌచమ్

వా॥ స్వగృహే పరగృహే వా మాతాపిత్రో ర్మరణే పుత్ర్యా స్త్రిరాత్రమ్.

తా॥ తలిదండ్రులు ఎక్కడ మరణించినను కూఁతురికి మూఁడు దినములు సూతకము.

సహోదరమృతాశౌచమ్

వా॥ భగినీగృహే భ్రాతృమరణే భగిన్యా స్త్రిరాత్రం పరగృహే పక్షిణీ గ్రామాంతరే ఏకరాత్రం.

తా॥ సోదరమరణము చెల్లెలింట జరిగినపుడు చెల్లెలికి మూఁడుదినములు-

ఇతరగృహంబున జరిగినయెడ చెల్లెలికి ౧½ దినము దేశాంతరమందైనయెడ ఒక్క దినము మూతకము.

మాతామహ్యాదిమృతాశౌచమ్

వా॥ మాతామహ మాతామహీ మాతృష్వసృమాతుల మాతులానీ దౌహిత్రిభాగినేయానాం సన్నిధానమునకె త్రిరాత్రం అసన్నిధానే పక్షిణీ.

తా॥ అమ్మతండ్రి- అమ్మమ్మ- పినతల్లి- పెదతల్లి- మేనమామ- అతనిపెండ్లాము- కూతురికొడుకు- మేనల్లుడు, వీరుమరణించినపుడు మూడుదినములు. దేశాంతరమునందుండి వినినయెడల ౧½ దినముమూతకము.

శ్వశ్రూశ్వశురమృతాశౌచమ్

వా॥ శ్వశ్రూశ్వశురయో స్సన్నిధానే జీవద్భార్యస్య జామాతు స్త్రిరాత్రం అసన్నిధానే పక్షిణీ మృతభార్యస్య జామాతు స్సన్నిధానేప్యేకరాత్రం భార్యాసంతతౌ స్థితాయాంతు త్రిరాత్రం

తా॥ భార్యయుండునపుడు అత్తమామలు మరణించినయెడ మూడు దినములు- దేశాంతరంబున వినినయెడల ౧½ దినము. అత్తమామలు సమీపమునందు మరణించినపుడు అపత్నీకునకు అనగా భార్యలేనివాని కొక్కరాత్రి మూతకము. భార్యయున్నను లేకున్నను సంతానమున్నయెడల మూడుదినములు మూతకము.

శ్యాలాదిమరణాశౌచమ్

వా॥ భగినీపతేస్తు స్వగృహే పరగృహే వా శ్యాలమరణే ఏకరాత్రం। శ్యాలపుత్రమరణే ప్యేకరాత్రం॥

తా॥ భార్యయొక్క అన్నదమ్ముల మరణమునందును వారిపుత్రుల మరణము నందును, ఒక్కదినము మూతకము. గ్రామాంతరంబున జరిగినయెడ స్నానముతోసరి.

అనుపనీతభ్రాత్రాది మరణమునందు.

వా॥ అనుపనీత భ్రాతృమరణే సన్నిధానే భగిన్యాః స్నానమాత్రం। భ్రాతృపుత్రమరణేప్యేవమేవ।

తా॥ ఒకటుగకాని తమ్ముఁడు చెల్లెలుఁ కూఁడ ఏకగ్రామమున మరణించిన నప్పుడు త్రిరాత్రి స్నానములో సరి.

భగినీమృతాశౌచమ్.

వా॥ భ్రాతృగృహే భగినీమరణే భ్రాతుస్త్రిరాత్రం । పరగృహేప పక్షిణీ । గ్రామాంతరే ఏకరాత్రం॥

తా॥ చెల్లెలి మరణము అన్నదమ్ముల యింట జరిగినయెడ వారికి మూఁడుదినములును ఇతరునియింటజరిగిన ౧½ దినమును, ఇతర దేశంబున జరిగిన నొక్కదినంబును ఆశౌచము.

దత్తపుత్రమృతాశౌచమ్

వా॥ దత్తపుత్రమరణే పూర్వాపరపిత్రోః సపిండానాంచ త్రిరాత్రం। అసన్నిధానే త్వేకరాత్రం। పితృద్వయజ్ఞాతీనాం సన్నిధానే చైకరాత్రం। అసన్నిధానే స్నానమాత్రం। అనుపనీతదత్తపుత్ర మరణేతు సన్నిధానేపి స్నానమాత్రం। దత్తస్యపుత్రజననే మరణేవా ఉపనయనాత్పరమపి జనకవర్గస్య స్నానమాత్రం। దత్తస్య జనకపితృ మరణే త్రిరాత్రం। ప్రతిగృహీతృపితృమరణే దశరాత్రం తన్మరణే ప్రతిగృహీతురేకాదశరాత్రం। యదిదత్తస్వీకారానంతరం జాతౌరసపుత్రస్స్యాత్తదా దత్తస్య త్రిరాత్రమేవ॥

తా॥ అనుపనీత దత్తపుత్రుని మరణమునందు జనకతండ్రికి పెంపుడుతండ్రికి వానిపుత్రులకును మూఁడు దినములాశౌచము. దేశాంతరమునందైన యెడల నొకదినము ఉభయజ్ఞాతులకు సమీపమునందొక్కరాత్రి, దూరజ్ఞాతులకు స్నానముతో సరి. దత్తపుత్రునకు ఉపనయనము గాక సమీపమున మరణమునొందినను జ్ఞాతులకు స్నానముతో సరి. దత్తుఁడగు పుత్రునకు పుట్టినను ఉపనీతుఁడై మరణించినను జనకపితృసంబంధిజ్ఞాతులకు స్నానముతో సరి. జనకపితృ మరణమునందు దత్తపుత్రునకు మూఁడుదిన

ములు సూతకము, ఉపనీతుడగు దత్తునకుగాని ప్రతిగ్రహీతగాని మరణించి నప్పుడు పూర్వమువలె పదిదినములాశౌచము. దత్తత జరిగినపిదప ఔరసపుత్రుడు కలిగి కర్మల నొనర్చుచుండునప్పుడు పితృమరణమునందు దత్తునకు మూడుదినములు సూతకము.

ఆత్మబంధ్వాది మృతాశౌచమ్

వా॥ ఆత్మబంధూనాం మాతృబంధూనాం పితృబంధూనాంచ మరణే సన్నిధానే పక్షిణీ । అసన్నిధానేత్వేకరాత్రం॥

తా॥ ఆత్మబంధువులు- పితృబాంధవులు- మాతృబంధువులు- సన్నిధిలో మరణించినప్పుడు ౧½ దినము, దేశాంతరమునందు జరిగినయెడల ఒకదినము సూతకము

సాపత్న్యమాతృవర్గమృతాశౌచమ్

వా॥ సాపత్న్యమాతృవర్గ మాతులాదేర్మరణే సన్నిధానే ఏకరాత్రం । అసన్నిధానే స్నానమాత్రం॥

తా॥ సవతితల్లి సహోదరులు మొదలగువారు మరణించినపుడు సమీపమునందొకదినము, దేశాంతరమందైనయెడల స్నానముతోసరి.

దత్తప్రతిగ్రహీతృవర్గమాతులాది మృతాశౌచమ్

వా॥ దత్తస్య ప్రతిగ్రహీతృవర్గస్య మాతులాదేర్మరణే దత్తస్య సన్నిధానే ఏకరాత్రం అసన్నిధానే స్నానమాత్రం. దత్తజనకవర్గస్య మాతులాదేర్మరణే సన్నిధానే ఏకరాత్రం॥

తా॥ పెంపుడుతల్లియొక్క అన్నదమ్ములు మొదలగువారు మరణించినప్పుడు దత్తపుత్రునకు సమీపమునందొకదినము, అన్యగ్రామమునందు స్నానముతోసరి. దత్తునకుజనకతల్లి యన్నదమ్ములు మరణించినప్పుడు ఒక్కదినముసూతకము, ఇతర గ్రామమునందు స్నానముతోసరి.

సాపత్న్యపుత్ర్యాదిమృతాశౌచమ్.

వా॥ సపత్నీపుత్రీమరణే సాపత్న్యమాతు రేకరాత్రం । మాతృసపత్నీ మరణే సపత్నీపుత్ర్యా అప్యేకరాత్రం అసన్నిధానే స్నానమాత్రం॥

తా॥ దత్తపుత్రుడు మరణించినప్పుడు పెంచినతల్లికి ఒకదినము, కన్నతల్లిదండ్రు లకును దత్తపుత్రుడు మరణించిన ఒకదినము, దూరమునందైనయెడల స్నానముతోసరి.

అసపిండ మృతాశౌచమ్.

వా॥ దౌహిత్రభాగినేయవ్యతిరిక్తానా మసపిండానా ముపనయనాత్పూర్వంమరణే సన్నిధానేపి స్నానమాత్రం। దౌహిత్రభాగినేయయోస్తు ప్రాగుపనయనా న్మరణే పక్షిణీ। తదూర్ధ్వం త్రిరాత్రం బాలాత్పూర్వంతు స్నానమాత్రం॥

తా॥ దౌహిత్రుడు మేనల్లుడు వీరలుదప్ప తక్కిన యుపనీతులుగాని అసపిండులు సమీపమున మరణించిన స్నానముతోసరి. దౌహిత్రుడు, మేనల్లుడు, వీరు అనుపనీతులై మరణించినప్పుడు ౧½ దినము, ఉపనీతులైనయెడల త్రిరాత్రము, బాలురుగా మరణించినప్పుడు స్నానముతోసరి.

వా॥ మాతృష్వస్రాదీనా మసపిండస్త్రీణాం వివాహాత్పూర్వం మరణే సన్నిధానేపి స్నానమాత్రం॥

తా॥ అసపిండులగు పినతల్లి మొదలగు స్త్రీలు అవివాహితలై సన్నిధి మరణించినను స్నానముతోసరి.

జామాతృమృతాశౌచమ్.

వా॥ జామాతృమరణే సన్నిధానే పక్షిణీ। అసన్నిధానే ప్యేకరాత్రం తస్యైవస్వగృహే మరణే త్రిరాత్రం॥

తా॥ అల్లునిమరణము సమీపమున జరిగిన ౧½ దినము, దూరమున జరిగిన యొక దినము. తనయింట మరణించినయెడల మూడు దినముల యాశౌచము.

వా॥ యోనిసంబంధేషు యేయేపురుషాస్తత్పత్నీనాం మరణేసన్నిధానేపి స్నానమాత్రం। మాతులాద్యాస్తు విశేషవిధానాత్ త్రిరాత్రం। యోనిసంబంధేషు యాఃస్త్రియస్తాసాం మరణేపి స్నానమాత్రం॥

తా॥ జ్ఞాతిసంబంధములుగల పురుషులయొక్క భార్యలును, అట్టి స్త్రీలయొక్క భర్తలును మరణించినప్పుడు స్నానముతో పరిశుద్ధము. మేనమామభార్య మరణించినప్పుడు మూడుదినములుండవలెను.

గురుశిష్య మృతాశౌచమ్.

వా॥ జప్యమంత్రోపదేష్టుర్మృతే సన్నిధానే పక్షి రాత్రం। అసన్నిధానే సద్యోతి॥ తచ్ఛిష్యమృతౌ తస్యాపి తథైవ॥

తా॥ మంత్రోపదేశము చేసినగురువు సమీపమున మరణించినప్పుడు శిష్యునకు రాత్రిమూడుదినములు. దూరము సంప్రాప్తమయినను విన్నదినమందలు శీఘ్రముగా స్నానము చేయవలెను. శిష్యుడు మరణించినప్పుడు గురువునకు నాపత్రికాదంబు యగును.

వా॥ పరిణీతానాం స్త్రీణాం మాతృపితృభ్రాతృపితృవ్యపుత్రాణాం పితృవర్గ బంధుమరణే స్నానమాత్రమితిధర్మ ప్రవృత్త్యనుసారిణ ఆంధ్రాదయః। ఇతరేతు పక్షిణ్యాదిక మాచరంతి। ద్రావిడాస్తు సర్వసాధారణ్యేన పరిణీతాస్త్రీణాం యత్ప్రీతియోగిత్వే పక్షిణ్యాదిక మాచరంతి॥

తా॥ పెండ్లి అయినస్త్రీలు మాతృపితృభ్రాతృపితృవ్యపుత్రులను దప్ప తక్కిన పితృవర్గ బంధువుల మరణమునందు స్నానమాత్రము నాచరించవలయునని ధర్మ ప్రవృత్తియందు చెప్పబడెను. కొందరు పక్షిణ్యాద్యాశౌచము నవలంబించుచున్నారు. ద్రావిడులలో విశేషముగా వివాహితస్త్రీలు, వారి ప్రీతియోగమును ఒకరొకరు పక్షిణ్యాద్యాశౌచము పట్టుచున్నారు.

అతిక్రాంతాశౌచనిరూపణమ్.

శ్లో॥ తత్రదాశౌచమాఖ్యాత మతిక్రాంత మనేకధా।

తా॥ జ్ఞాతుల మరణకాలమున అతిక్రమించి వినబడునట్టి యాశౌచము అనేక విధములుగను,

వా॥ జ్ఞాతీనాం మరణాద్దశాహమధ్యే శ్రుతంచేద్దశాహశేషేణ శుద్ధిః॥ దశాహాదూర్ధ్వంతు మాసత్రయమధ్యే త్రిరాత్రం । తతష్షణ్మాసమధ్యే పక్షిణీ । తతస్సంవత్సరపర్యంతమేకరాత్రం సంవత్సరాదూర్ధ్వంతు స్నానమాత్రం । నవమాసాదూర్ధ్వం స్నానమాత్రమిత్యేకే॥

తా॥ మరణించిన దినము మొదలుకొని పదిదినములలోపల జ్ఞాతిమరణ వృత్తాంతము వినినయెడల శేషించిన దినములతోను ఆశౌచము పట్టవలెను. పదిదినములు దాటిన తరువాత మూడునెలలలోపల వినినయెడల మూడుదినములును, ఆపైని ఆరునెలలలోపల వినినయెడల ౧౹ దినము, ఆపైని సంవత్సరము ముగియులోపల వినినయెడల ఒక రాత్రియు ఆశౌచము, సంవత్సరము అయినపిదప స్నానముతో సరి, మరణించిన తొమ్మిదిమాసములకు పైన వినినయెడల స్నానమాత్రమని కొందఱు చెప్పుదురు.

త్రిరాత్రాశౌచమ్.

వా॥ త్రిరాత్రాశౌచినాం మరణం త్రిరాత్రమధ్యే శ్రుతంచేచ్ఛేషేణ శుద్ధిః । త్రిరాత్రాతిక్రాంతే స్నానమాత్రం॥

తా॥ త్రిరాత్రాశౌచముగలవారు మూడు దినములలోపల వినినయెడల శేషించిన దినములతోను ఆశౌచము పట్టవలెను. మూడు దినములు అయినపిమ్మట వినినయెడల స్నానముతో సరి.

పక్షిణ్యాశౌచమ్.

వా॥ పక్షిణ్యాశౌచినాంతు మరణం పక్షిణీమధ్యే శ్రుతంచేచ్ఛేషేణశుద్ధిః॥ పక్షిణీకాలేఽతిక్రాంతే స్నానమాత్రం । యావజ్జీవం పక్షిణీత్యేకే॥

తా॥ పక్షిణ్యాశౌచముగలవారు పక్షిణీమధ్యమున వినినయెడల మిగిలినదినములందు ఆశౌచము పట్టవలెను. అటుపిమ్మట వినినయెడల స్నానముతో సరి. ఎప్పుడు వినినను ౧౹ దినము పట్టవలెనని కొందఱు చెప్పుదురు,

ఏకరాత్రాశౌచమ్.

సూ॥ ఏకరాత్రాశౌచినాం తు రాత్ర్యతిక్రాంతే స్నానమాత్రం॥

తా॥ ఏకరాత్రాశౌచము గలవారు, ఒకరాత్రి అయిన పిమ్మట దినమునందు స్నానము మాత్రము చేయవలయును.

మాతాపితృష్వసాశౌచమ్.

వా॥ మాతాపితృ మరణే వివాహితాయా దశాహాభ్యంతరే త్రిరాత్రమ్। తదూర్ధ్వం పక్షిణీతి ధర్మప్రవృత్తావుపాయాః త్రిరాత్రే తిక్రాంతే స్నానమిత్యన్యే।

తా॥ వివాహితస్త్రీ తల్లిదండ్రుల మరణవార్తను ౧౦ దినములలోపల వినిన మూడు దినములు మైలు పట్టవలెను, అటుపిమ్మట వినినయెడల పక్షిణి అని ధర్మప్రవృత్తియందు చెప్పబడినది, మరణించిన పిమ్మట మూడు దినములకు పైన వినినయెడ స్నానము మాత్రము చాలును.

పుత్రికాభగినాశౌచమ్.

వా॥ పుత్రికాభగినీ భ్రాతృమరణే త్రిరాత్రం వారివాం దశాహాభ్యంతరే పక్షిణీ। తదూర్ధ్వమేకరాత్రమితి ధర్మప్రవృత్తిః॥ యావజ్జీవం పక్షిణీత్యపరః పక్షః॥ పక్షిణీకాలాతీతే స్నానమితి తృతీయః॥

తా॥ కూతురు- చెల్లెలు- అన్నదమ్ములు మరణించినప్పుడు వారిపుత్రికొడుకులకు పదిదినములలోపల పక్షిణ్యాశౌచము- అటుపిమ్మట వినినయెడల ఒకరాత్రి అని ధర్మప్రవృత్తియందు చెప్పబడినది- ఎప్పుడు వినినను పక్షిణి అని కొందఱు చెప్పిరి. పక్షిణ్యాశౌచము పట్టదగినకాలము మించినయెడల స్నానమాత్రము అని మరికొందఱు చెప్పిరి.

ప్రతియోగికుల స్వరూపమ్.

శ్లో॥ మాతృష్వసృసుతాపుత్రౌ పితృష్వసృసుతస్త్రియౌ। స్వసా
పితృవ్యపుత్రీ చ స్వస్రపుత్రీ పితృష్వసా। భాతృపుత్రీ చ దౌహిత్రీ

పాక్షిత్వన్యత్ర మాంగినా । శ్రుతుపాచక్రవది త్వన్యేతపక్షిణ్యా శౌచివామిథః॥

తా॥ పెద్దతల్లి కొడుకు, పినతల్లికొడుకును, పినతల్లికొడుకు పెత్తల్లికొడుకును, ఒకరికొకరు ప్రతియోగులు అగుదురు. మేనత్తకొడుకు పినతల్లికొడుకును, మేనమామ కొడుకు పెత్తల్లికొడుకును ఒకరికొకరు ప్రతియోగులు, చెల్లెలి- అక్క, అన్న, అక్కలు, చెల్లెలు తమ్ముడు ప్రతియోగులు, ఏకతల్లి కొడుకు వివరంపెత్తల్లి కొడుకులు ప్రతియోగులు, మేనకోడలికిమనల్లి మేనమామ కీరలు ప్రతియోగులు మేనత్తలు, మేనల్లుడు మేనకోడలు వీరు ప్రతియోగులు భార్యతల్లితండ్రులు మేనత్త పినతల్లి పెదతల్లులు ప్రతియోగులు, భార్యకు వారికి పిల్లతల్లి, తల్లితండ్రి ప్రతియోగులు, మగవారికి తండ్రితల్లి తాతలు ప్రతియోగులగుదురు, వీరులు మరణించినపుడు పాక్షిణ్యము రెండుదినముల ఆశౌచముగలదు.

పుత్రమృతాశౌచమ్.

వా॥ పుత్రవిషయే పితుర్దశాహాదూర్ధ్వం సంవత్సరపర్యంతం త్రి రాత్రం తదూర్ధ్వంతుస్నానమాత్రం ఏకరాత్రమిలి కేచిద్వదం తి అకృతక్రియేపుత్రే సంవత్సరాదూర్ధ్వ మపిత్రిరాత్రమస్తి॥

తా॥ పుత్రుడు మరణించినపుడు ౧౦ దినములకుపైన సంవత్సరములోపల వినిన యెడల తండ్రికి మూడుదినములాశౌచము, అటుపిమ్మట వినిన మొదలస్నానమాత్రమని కొందరును, ఒకరాత్రియని మరికొందరును వచించిరి. పుత్రునికి పరలోకక్రియలు జరుగనియెడల సంవత్సరానంతరము కూడ తండ్రికి మూడుదినములు మాత్రము.

సాపత్న్యమాతృమరణే

వా॥ సాపత్న్యమాతృమరణే సంవత్సర పర్యంతంత్రిరాత్రం సంవత్స రాదూర్ధ్వం యావజ్జీవంపక్షిణీ। తస్యాఅకృతక్రియత్వే అనపత్య త్వేచసంవత్సరా దర్వాగ్దశరాత్రం, తదూర్ధ్వంత్రిరాత్రం ఇదంతేనసాపత్న్య మాతురాశౌచంత్రింశద్యోజనదేశవ్యవధానే విషయం॥

తా॥ సవతితల్లి మరణించినప్పుడు ౧౦ దినములకుపైన సంవత్సరములోపల పుత్రులు వినినయెడల మూడుదినములాశౌచము, సంవత్సరమునకు పైన ఎప్పుడువినినను పక్షిణ్యాశౌచము, సవతితల్లికి సంతానములేక పరలోకప్రాప్తియైనయెడల ఆసవతిపుత్రునకు, సంవత్సరములోపల వినినను ౧౦దినములు. సూతకము సంవత్సరమునకు పిమ్మట వినినయెడల మూడుదినములు. ఈసవతితల్లి ఆశౌచము ముప్పదియారవదేసంవత్సరమువరకుండినను స్త్రీలను విడువకూడదు.

మాతాపిత్రోర్మరణే.

వా॥ మాతాపిత్రోర్మరణే తయోస్సపత్నీపుత్రస్యేవ సూతకవద్దశరాత్రం। స్త్రీక్రియస్యేతువింశతి వర్షపర్యంతందశరాత్రం। తదూర్ధ్వంత్రిరాత్రం। దశాహమధ్యే శ్రుతంచేత్తచ్ఛేషేణ శుద్ధిః॥

తా॥ తల్లిదండ్రులు చనిపోయినప్పుడు వారికి పుత్రికలు వివాహితయైనయెడల కాను ఇంటిలోనుండు కాలములో వినినను ౧౦దినములాశౌచము పట్టవలెను, వివాహితస్త్రీలు ఇరువదియేండ్ల వయస్సులోపల వినినను, ౧౦దినములు సూతకము. ఆపిమ్మట వినినయెడల మూడుదినములు, మరణించినదినములలోపల వినినయెడల మిగిలిన దినములయందు మాత్రమే సూతకము.

అనేకాశౌచసన్నిపాతాశౌచమ్.

వా॥ సమయోస్సజాతీయయోశ్చాశౌచయోః పూర్వాపర్యేణసన్నిపాతే పూర్వాశౌచకాలేనైవశుద్ధిః॥ విషమకాలయోస్సజాతీయయోరాశౌచయోస్సన్నిపాతే పూర్వంవాపరంవాయద్దీర్ఘకాలంతేనైవశుద్ధిః అల్పమపి పూర్వాశౌచముత్తరాశౌచాద్ధాధికకాలంచేదల్పేనైవశుద్ధిః॥

తా॥ సమానకాలము గలదియు, ఒక్కజాతిగలదియు నగు అశౌచములేక కాలంబున వచ్చినయెడల మొదటిదానిని మాత్రము పాటించవలయును. రెండవది అక్కరలేదు. ఒక్కజాతిగల సూతకములైనను తక్కువకాలము గలదియైనను, ఎక్కువ

కాలముగల సూతకము మాత్ర మవలంబింపవలయును. మొదటవచ్చిన సూతకము కొంచెము కాలముగలదైనను, రెండవసూతకము యొక్క శేషము కాలమునకు గొంచె మెక్కువకాలము గలిగియుండిన, మొదటవచ్చిన యాశౌచముచే శుద్ధికలయును.

ఏకకాలే జాతమృతాశౌచమ్.

వా॥ విజాతీయయోర్యోగే సమేన వాధికేన వాశౌచేన శుద్ధిః సూతిరధి
కకాలా చేన్న్యూనాశౌచేన శుద్ధిః

తా॥ జాత, మృతిసూతకము లొక్కసారి వచ్చినపుడు, మృతిసూతకము సమానకాలాధిక్యములు కలదైనను మృతిసూతకమునే యవలంబింపవలయును. జాతాశౌచము అధికకాలము గల్గియుండిన దానినే పట్టవలయును.

పూర్ణాశౌచాంతేపరాశౌచమ్.

వా॥ పూర్ణాశౌచస్యదశమదినే వర్తమానే పూర్ణాశౌచాంతరే ప్రాప్తే పూర్వ
స్మాత్పూర్ణాశౌచాదూర్ధ్వముత్తరాశౌచం దినద్వయంకుర్యా
త్ దశమదినస్య అష్టమయామే సూర్యోదయాత్ ప్రాగ్యామస్య
స్మిన్ పూర్ణాశౌచే ప్రాప్తే పూర్వస్మాదూర్ధ్వం దినత్రయము
త్తరాశౌచం కుర్యాత్ । మాతాపిత్రోర్మరణాశౌచస్య అశౌ
చాంతరేణ యోగే పూర్వేణ వాంతరేణవా మాతాపిత్రోరా
శౌచేనశుద్ధిః॥

తా॥ పూర్ణాశౌచముయొక్క పదియవదినము వేకువను మరల పూర్ణాశౌచము కలిగినయెడల, మొదటిది పూర్తి ఆయినతరువాత రెండవదానికి రెండుదినములు సూతకము పట్టవలయును. పదియవదినము తెల్లవారుజామున సూర్యోదయమునకు పూర్వయామములోపల కలిగినయెడల పిమ్మట రెండవదానికి మూడుదినములు పట్టవలయును, తలిదండ్రుల మరణాశౌచమధ్యమునందైనను, తరువాతనైనను ముందైనను, వేరొకసూతకము కలిగిన యెడల మాతాపితౄశౌచమును పూర్తిగ పట్టవలయును.

వా॥ దాహకస్యయద్దహననిమిత్తమాశౌచం తస్యాశౌచాంతరేణ
యోగే దహనాశౌచేనశుద్ధిః॥

తా॥ దహనము చేసినవానికి కలిగియుండు దహనమూలక మధ్యమున నితరా-
శౌచమూలకము కలిగినయెడల మొదటిదానిచేతనే శుద్ధి కలుగుచున్నది.

మాతాపిత్రోః పుత్రజననాశౌచమ్.

వా॥ మాతాపిత్రోః పుత్రజన్మనిమిత్తాశౌచస్య ఆశౌచాంతరేణ యోగే పుత్రజననాశౌచేన శుద్ధిః। పుత్రజననస్య ప్రబలత్వమేవ। పితుః ప్రేత సంస్కృతే తు పూర్వేణ వా పరేణ వా ప్రేతాశౌచేనైవ పుత్రజననాశౌచస్య నివృత్తిః। అసంస్కృతే తు మృతాశౌచమపి జననాశౌచేన శుధ్యతి కేచిత్తు సంస్కారోత్తరమపి పుత్రజననాశౌచమేవ ప్రబలమిత్యాహుః।

తా॥ తల్లిదండ్రులకు పుత్రజననసంబంధమగు పురుడు కలిగియుండగా పురుడు కేగాక యితరమైనది వచ్చినయెడల మొదటిదానిని మాత్రమే అవలంబింపవలయు; కొందరు ఇతర మునందును నైపరీత్యము; తండ్రికి ప్రేతసంస్కారము చేయునపుడుగాని అంతకు ముందుగాని పుత్రజననాశౌచము కలిగినపుడు మృతమూలకమును మాత్రమే అవలంబింపవలయు, ప్రేతకృత్యముల తరువాత ఆశౌచములు మాత్రము పట్టియుండునప్పుడు పుత్రుడు కలిగినయెడ మొదటి దానిని విడిచి జాతాశౌచమును పట్టవలయు; ప్రేతసంస్కారముల తరువాత వానికి పుత్రజననాశౌచము ప్రబలమని కొందరు వచించెదరు.

పితృమరణానంతరే మాతృమరణమ్.

వా॥ పితృమరణాశౌచమధ్యే మాతృమరణే పితుర్దశాహాదూర్ధ్వం మాతుః పక్షిణీం కుర్యాత్। పితున్న్యాసే దుర్మరణే వా న పక్షిణీ, కింతు మాతృమరణాదారభ్య పూర్ణమేవాశౌచం కుర్యాత్।

తా॥ తండ్రి మరణించిన మూలకము కలిగియుండునపుడు తల్లిమరణము కలిగినయెడల మొదటిమూలకము తీరిన వెనుక రెండవదానికి ౧½ దినము మూలకము పట్టవలయు; తండ్రి సన్యాసియై మరణించినను దుర్మరణము పొందినను, మూలకము పట్టక మాతృమరణదినము మొదలు సంపూర్ణమూలకము పట్టవలయును.

వా॥ మాతృ మరణాశౌచమధ్యే పితృమరణేపితుః పూర్ణమేవాశౌచం కుర్యాత్ । అనుగమనేతు దినాంతరమరణేపి మాతుః పక్షిణీ భవతి । తదుత్తరత్రితంత్రేణైవ శుద్ధిః । అనుగమనం వినాదైవాన్మాతృమరణే పక్షిణీ భవతి । సాచ దశమ దినాత్ప్రాగేవపి తుర్దశమదినే మాతృ మరణేతు దినద్వయాధికం భవతి । అత్ర పక్షిణీమధ్యే దినద్వయమధ్యేచ పితురేకాదశాహస్యావశ్యకత్వాత్తదుద్దిష్టం కుర్యాత్ । కర్తుస్తాత్కాలికీ శుద్ధిరస్తి॥

తా॥ తల్లిమరణాశౌచము కలిగియుండినపుడు తండ్రిమరణము జరిగినయెడ మొదటిదానిని వదలి రెండవదానిని సంపూర్ణముగ నవలంబించి తండ్రికి క్రియలా చరించవలె తల్లికి ౧౧ దినము మారిక మునుపటి క్రియలాచరించవలయును; తల్లి యను గమనము చేసి తండ్రితోకూడ మృతినొందినను ఇంకొక దినమున మృతినొందినను, ఈ ౧౧ దినముకూడ అక్కరలేదు. తండ్రితోకలసి శుద్ధిగలుగును. పితృమరణమునందును గమనము లేకయే తొమ్మిది దినముల లోపుల దైవయోగముచేత తల్లిమృతినొందినయెడ తండ్రికిపదిదినములాచరించి పిమ్మట తల్లికి ౧౧ దినము మారిక మునుపటి క్రియలాచరించవలయును. తండ్రిపదియవదినమున తల్లిమరణించినయెడ, రెండుదినములు పట్టవలయును. మాతృ విషయమైయున్న రెండుదినములయందును తాత్కాలిక శుద్ధిగలదు గనుక తండ్రికి ఏకాదశాహమందలి ఏకోద్దిష్టమును స్వతంత్రముగనే చేయవలెను.

వా॥ పితృ మరణాశౌచమధ్యే దేశాంతరగత మాతృమరణ శ్రవణే మాతరికృత క్రియాయా ముభయో స్తంత్రేణశుద్ధిః । అకృతక్రియాయాంతు పితృదశాహాదూర్ధ్వంమాతుః పక్షిణీంకుర్యాత్॥

తా॥ తండ్రి మరణాశౌచము కలిగి యుండగాపూర్వము, పరదేశమునందు తల్లిమరణము జరిగినట్లు తెలిసి యాతల్లికి ప్రేతక్రియలు జరిగియుండిన, రెంటికిని తంత్రముచే నగును శుద్ధిగలుగును. తల్లికి క్రియలుకాకుండినయెడల తండ్రియొక్క పదిదినములు తీరినపిమ్మట తల్లికి ౧౧ దినము మారిక మునుపట్టవలయును.

వా॥ మాతృ మరణాశౌచమధ్యే దేశాంతరగత పితృమరణ శ్రవణే శ్రవణప్రభృతి దశాహం పిత్రాశౌచంభవతి॥

తా॥ తల్లి మరణవార్తను గలిగి యుండుదశమునకు పరదేశమున తల్లిదండ్రులు మరణించినట్లు వినినయెడల నదివెంటనెగాని పదునాలుగు దినములు తరువాత స్నానము చేసిన శుద్ధి కలుగును.

వా॥ దేశాంతరగత యోర్మాతా పిత్రోర్మరణే యుగపచ్ఛ్రుతే తం
తేనైశుద్ధిః॥

తా॥ తల్లిదండ్రులు పరదేశమున నేకకాలంబున మరణించిరని వినినయెడల రెంటికిని త్రిరాత్రమువలన శుద్ధికలుగును.

వా॥ అతిక్రాంత వర్తమానయోస్సన్నిపాతే వర్తమానేనాతిక్రాంతస్యశుద్ధిః। అతిక్రాంతస్య కాలాధిక్యే త్వతిక్రాంతేనైవ వర్తమానస్యశుద్ధిః। ఏవం దాహాశ స్యాతిక్రాంతా శౌచేనైవవర్తమానస్య శుద్ధిః। మాతృపితృ హేతు నాయంవిధిః। కౌతుపూర్వోక్త మేవపూర్ణమ్॥

తా॥ అతిక్రాంత వర్తమానాశౌచము లేకకాలంబున గలిగినయెడ వానిలో నధిక కాలముగలదాని ననుసరింపవలయును. దాహాదులకు అతిక్రాంతము సంభవించిన యెడల వర్తమాన సూతకముపనిలేదు. తల్లిదండ్రుల విషయమైయట్లుగాక పూర్వోక్తప్రకార మాచరింపవలయును.

దేశాంతర లక్షణమ్.

శ్లో॥ దేశాంతరం వదంత్యన్యే షష్టియోజన మాయతం
చత్వారింశ ద్వదంత్యన్యే త్రింశదన్యే తథైవచ॥

తా॥ దేశాంతరమనగా, అరువదియామడ దూరభాగము గలదని కొందరును, నలుబదియామని కొందరును, ముప్పదియామని కొందరును చెప్పిరిగాన వీనిమైత్రగ్రహింపవలెను. (కొంచెము దూరము గలిగి మహానదులు పర్వతములు నడుమ నున్నను దేశాంతర మనిపించుకొనదు.

ఆత్మ బంధువుల వివరము.

శ్లో॥ ఆత్మపితృష్వసుః పుత్రా ఆత్మమాతృష్వసుస్సుతాః।
ఆత్మ మాతుల పుత్రాశ్చ విజ్ఞేయా ఆత్మబాంధవాః॥

తా॥ మేనత్త పుత్రులు, పినతల్లి పెదతల్లుల పుత్రులు, మేనమామ కొడుకులు వీరు ఆత్మ బంధువులు.

పితృబంధువులు.

శ్లో॥ పితుః పితృష్వసుః పుత్రాః పితుర్మాతృష్వసుస్సుతాః ।
పితుర్మాతుల పుత్రాశ్చ విజ్ఞేయాః పితృబాంధవాః॥

తా॥ తండ్రియొక్క మేనత్త పుత్రులు, తండ్రి పినతల్లి పెదతల్లుల పుత్రులు తండ్రి మేనమామ కొడుకులు వీరు పితృబంధువులు.

మాతృబంధువులు.

శ్లో॥ మాతుః పితృష్వసుః పుత్రా మాతుర్మాతృష్వసుస్సుతాః ।
మాతుర్మాతుల పుత్రాశ్చ విజ్ఞేయా మాతృబాంధవాః ॥

తా॥ తల్లి మేనత్త పుత్రులు తల్లి పినతల్లి పెదతల్లుల పుత్రులు తల్లి మేనమామ కొడుకులు వీరు మాతృబంధువులు.

ఆశౌచాంతర కృత్యమ్.

వా॥ ఆశౌచాంతే సంగవే స్నాత్వా బ్రాహ్మణో హస్తాభ్యా ముదకం
స్పృష్ట్వా శుధ్యతి । క్షత్రియో వాహన మాయుధం వా స్పృ
ష్ట్వా శుధ్యతి । వైశ్యః ప్రతోదం రశ్మిం వా శూద్రో యష్టిమితి ॥

తా॥ సూతక దినములు గడచిన వెనుక సంగవమందు స్నానముచేసి యుదకమును స్పృశించుటచే బ్రాహ్మణుడును, వాహనమును గాని ఆయుధమును గాని తాకుటచే క్షత్రియుడును, కోలను గాని తాడును గాని తాకుటచే వైశ్యుడును, కఱ్ఱను తాకుటచే శూద్రుడును పరిశుద్ధులగుదురు.

శ్లో॥ ఆశౌచాంతేతు సంప్రాప్తే గోమయాది విలేపనైః ।
గృహశుద్ధిర్విధాతవ్యా పుణ్యాహంచైవ వాచయేత్॥

తా॥ సూతక దినములు గడచిన వెనుక గోమయాదులచే గృహమును శుద్ధి చేసి స్నానాదులచే పరిశుద్ధులై పుణ్యాహ వాచనమును జరిగింపవలయును.

పునర్దహన నిర్ణయః

స్మృత్యంతరే—

శ్లో॥ అమంత్రపూర్వం దగ్ధానా మంగవైకల్యశోషిణాం ।
అతథావమృతానాంచ పునర్దాహో విధీయతే॥

తా॥ ఆహితాగ్నియగు దహనసంస్కారకర్మము జరుగఁబడినవానికిని దహన సంస్కారమునకుఁ గొన్ని యితర కార్యములు చేసినను గాకుండినవానికిని తిరిగి దహన సంస్కారము చేయవలె ననిభావము.

స్మృత్యంతరే—

శ్లో॥ మంత్రైవ త్వసంస్కృతిస్యాఽపి వ్యాసమాహోదకస్యతు ।
అర్వాగ్దశదినా దూర్ధ్వా పునర్దాహో విధీయతే॥

తా॥ మంత్రపూర్వకముగ దహనసంస్కారము జరుగఁబడినను ఉదకదానాదికృత్యములు జరుగకుండ చేసి దశాహములోఁ గాని దశాహానంతరమందుఁ గాని పునర్దహనసంస్కారక్రియ జరిగించవలె నని భావము.

స్మృత్యంతరే—

శ్లో॥ దేశాంతరమృతానాంతు రాజభి ర్వా విషాదిభిః ।
తేషా మంగం పలాశాద్యైః కృత్వా దేహం పున ర్దహేత్॥

తా॥ దేశాంతరమందు మరణము నొందినవానియొక్కయు, రాజదండనచే మృతినొందినవానియొక్కయు విషాదులచే మరణము నొందినవానియొక్కయు శరీరమును పలాశాదులచే నిర్మించి పునర్దహన సంస్కారమును చేయవలెను.

పునర్దహనక్రియాంతము.

జ్ఞాతీనా మాశౌచనిర్ణయః

స్మృత్యంతరే—

శ్లో॥ దశాహాంతః పునర్దాహే తేషాం శుద్ధి ర్యథాదినం ।
తదూర్ధ్వదహనే పూర్వ మాశౌచ స్యాగ్నిహోత్ర్యహం॥
ఆశ్వలాయనః—సాగ్నిహీనాంతు నైవ స్యా త్కర్తు
స్సాగ్నిహీనోఽపిచ॥

తా॥ దశాహములోగాఁ బునర్దహనము జరుగఁబడెనేని దశాహశేషముచేత పుత్రాదులకును జ్ఞాతులకును శుద్ధియనియు దశాహానంతరమందుఁ బునఃపూర్వ మాశౌచ మాచరింపనిజ్ఞాతులకు మూఁడుదినములున్ను పూర్వ మాశౌచ మాచరించినజ్ఞాతులకు నాశౌచము లేదనియు

అహితాగ్న్యనాహితాగ్ని మృతాశౌచమ్.

అంగిరాః—

శ్లో॥ అనగ్నిమత ఉత్క్రాంతే స్యాన్న స్సాగ్నేస్తు కర్మణః।
శుద్ధిస్సంచయనా ద్దాహా త్మృతాహస్తు యథావిధిః॥

తా॥ అనాహితాగ్ని మరణమునందు మరణదినము మొదలుకొనియు, అహితాగ్ని మరణమునందు దహనదినము మొదలుకొనియుఁ బుత్రాదులకును జ్ఞాతులకును పదిదినము లాశౌచము. అహితాగ్ని మరణమునందు దహనదినము మొదలుకొని శుద్ధిసంచయన దినములు గణన చేయవలయు ననియు, మృతతిథియందే ప్రత్యాబ్దికము జరిగింపవలయు ననియు, భావము.

జ్ఞాత్యాశౌచమధ్యే పతిభార్యా పుత్రాదీనాం మరణే.

శ్లో॥ జ్ఞాత్యాశౌచస్య మధ్యేతు స్వభార్యా మ్రియతే యది।
మరణాదిదశాహం స్యాన్న పూర్వేణ విశుధ్యతి॥

తా॥ జ్ఞాత్యాశౌచమునందు తనకుఁ దనభార్య పోయినయెడఁ దన్మరణము మొదలుకొని ౧౦ దినము లాశౌచము. పూర్వాశౌచముతోఁ శుద్ధికలుగదు.

౦చ—శ్లో॥ పత్యు ర్మృతౌతు భార్యాయా ఏవమేవ హి వేదకం।
పుత్రస్య మరణేచాఽపి హ్యఘం పూర్వ వదీరితమ్॥

తా॥ పతిమరణమునకు భార్యకూడ నిట్లే యాచరింపవలయును. పుత్రమరణమునకుఁ గూడఁ బూర్వమువలెనే యాశౌచము. ఈమూఁడువిషయములలోఁ బూర్వప్రవృత్తాశౌచముతోఁ బరిశుద్ధి కలుగదు.

గ్రామాశౌచమ్.

యావద్గ్రామస్య మధ్యేతు శవ స్తిష్ఠ త్యసంస్కృతః।
తావద్గ్రామస్య చాశౌచం తదా హోమజపాదికమ్।
నిత్యం నైమిత్తికం వాపి హ్యధ్యయనాది వివర్జయేత్॥

[illegible]

[illegible]

శ్లో॥ ఆరబ్ధే వైశ్వదేవాద్యం యథావిధి సమాపయేత్ ।

అనఁగా బ్రాహ్మణారంభించిన వైశ్వదేవాదులను మాత్రము యథావిధిగాఁ జేసియే తీర్చవలయును.

సోదకుంభ [illegible] విమర్శనము.

[illegible] ... అశ్వి-పుష్య-పునర్వసు-ఆశ్లేష-[illegible]-స్వాతి-అనూరాధ-జ్యేష్ఠ-మూల-[illegible] ... సోమ-బుధ-గురు-శుక్ర వారములందును, [illegible] ... మంత్రిపంచాంగము జూడవలయును.

[illegible] శ్రాద్ధవిషయము.

[illegible] ... పితృశ్రాద్ధము [illegible] ... మాతాపిత్రాదుల [illegible] ... శ్రాద్ధములు [illegible] ... చేయవలయును. [illegible]

[illegible]

[illegible] తో సమీకరణము చేయవలెను. ప్రతిశా [illegible] కూడ [illegible] యుండేగా కృష్ణ ప్రతిశా [illegible] తో చెప్పి సమీకరణము చేయవలెను. అప్పుడు [illegible] పిండము [illegible] కృష్ణ ప్రతిశా [illegible] పిండముతో [illegible] కలయును. [illegible] శాస్త్ర [illegible] [illegible].

ఇతి [illegible]

సమాప్తః.

శ్రీ [illegible]

ఆర్యా,

దీనిలోని [illegible] కృష్ణ [illegible] ముగా వందనములు చేయుచున్నాను.

ఇట్లు

[illegible] శాస్త్రి

శ్లో॥ [illegible] ।
[illegible] శాస్త్రి [illegible] ॥
[illegible] ।
[illegible] శాస్త్రం [illegible] నామ ।
[illegible] ।
[illegible] మాదరాత్ ॥

సమాప్తోయం గ్రంథః.


10448